ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక
ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com
ఫోన్ : 0891-2844000

April 2021

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 2 | సంచిక : 22 | పేజీలు : 4

## సమిష్టిగా ప్రగతిని సాధిద్దాం






**ఏయూన్యూస్, ఏప్రిల్** సమిష్టిగా పనిచేస్తూ విశ్వవిద్యాలయ ప్రగతికి బాటలు వేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా వర్సిటీ పరిపాలనా భవనం వద్ద వ్యవస్థాపక ఉపకులపతి సి.ఆర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పరిపాలనా భవనంలోని వర్సిటీ చిహ్నానికి పూలమాల వేసారు. మాట్లాడుతూ కట్టమంచి రామలింగారెడ్డి ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా రూపుదుద్దికున్న ఆంధ్రవిశ్వకళాపరిషత్‌ను దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దే దిశగా పనిచేయాల్సి ఉందన్నారు. దీనికి బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పరిశోధకులు సహకారం, తోడ్పాటు ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ టి.షారోన్ రాజు, ఎన్.ఏ.డి పాల్, ఎన్.కిషోర్ బాబు, సిఎస్ఓ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవం, ప్రపంచ మేధో హక్కుల దినోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన వెబినార్‌లో వీసీ ప్రసాద రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఎం.చంద్రశేఖర్ ప్రసంగాలు అందించారు.

## సంస్కృతభాష ఎంతో గొప్పది

**ఏయూన్యూస్, ఏప్రిల్;** సంస్కృతభాష ఎంతో ' గొప్పదని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి పేర్కొన్నారు. ఏయూ సం స్కృత విభాగంలో ఆచార్య సి. కున్హన్జా వ్యాఖ్యాన మాలా ఉద్ఘాటనోత్సవం బుధవారం ఘనంగా జరిగిం ది. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విద్యార్థులు సంస్కృత భాష ఔన్నత్యం గుర్తించాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర ఏయూఆర్ట్స్ ప్రసాద్ మాట్లాడుతూ కార్యక్రమంలో 25 భార తీయ విశ్వవిద్యాలయాలకు చెందిన పండితులు పాల్గొంటున్నారన్నారు. తొలిరోజు తిరుమల తిరుపతి దేవస్థాన ఆగమ పండితుడు ఆగమశాస్త్రం గురించి ఉపన్యసించారు.



## 'అమృత్ మహోత్సవ్' పోస్టర్ ఆవిష్కరణ

ఏయూన్యూస్, ఏప్రిల్; ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ పేరిట ముద్రించిన 75వ స్వాతంత్ర్య దిన వేడు కల పోస్టర్ను సోమవారం ఆంధ్రా యూనివ ర్సిటీ వీసీ ప్రొఫెసర్ సి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తన చాంబర్ లో ఆవిష్కరించారు. ఈ మహో త్సవాలకు చీఫ్ ప్యాట్రన్గా ఏయూ వీసీ, ప్యాట్రన్ గా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పేరి శ్రీనివాసరావు వ్యవ హరిస్తున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం ఏయూ శాఖ అధ్యక్షుడు పూడి సాయిచరణ్, ఏయూ యునైటెడ్ కల్చరల్ కమిటీ సభ్యుడు శరత్పట్నాయక్ పాల్గొన్నారు. ఆర్థిక, సామాజిక, న్యాయ, శాస్త్ర సాంకేతిక అంశాల్లో దేశం సాధించిన ప్రగతికి ఈ 75వ స్వాతంత్ర వేడుకలు అద్దం పట్టనున్నాయని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## డీన్‌ల నియామకం

**ఏయూన్యూస్, ఏప్రిల్** ఆంధ్రవిశ్వవిద్యాలయం అకడమిక్ డీన్‌గా ఆచార్య ఎన్.కిషోర్ బాబు, విద్యార్థి వ్యవహారాల డీన్‌గా ఆచార్య ఎన్.విజయ మోహన్, ఇండస్ట్రియల్ అండ్ సైంటిఫిక్ కన్సల్టేషన్(సిఐఎస్‌టి)గా ఆచార్య వై.అబ్బులు నియమితులయ్యారు. గురువారం ఉదయం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, ఆచార్య ఆర్.శివ ప్రసాద్, ఆచార్య క్రిష్ణ మంజరి పవార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి మాట్లాడుతూ వర్సిటీ ప్రగతికి విశిష్టమైన సేవలు అందించాలన్నారు. విద్యార్థుల సంక్షేమం, భోధన, వసతి గ-హాల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో బోధన జరగాలన్నారు.



## వర్సిటీలో మేధోహక్కుల దినోత్సవం

**ఏయూన్యూస్, ఏప్రిల్** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రపంచ మేధో హక్కుల దినోద్సవాన్ని నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మేధోహక్కుల పరిరక్షణ, పేటెంట్‌లు సాధించడం వంటి అంశాలపై విద్యావంతులు అవగాహన పొందాలన్నారు. ఈ దిశగా ఏయూలో నెలకొల్పిన పనిచేస్తోందన్నారు. ఏయూ డిపిఐఐటి–ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం మాట్లాడుతూ ఈ నెల 26న వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని మేధోహక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ఏయూ, ఐపిఆర్ కేంద్రం, వైజాగ్ ఇండస్ట్రియల్ స్కాన్ సంయుక్తంగా ఈ నెల 26న వెబినార్‌ను నిర్వహిస్తున్నాయని, దీనిలో విభిన్న రంగాలకు చెందిన నిపుణులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. స్టీల్‌ప్లాంట్ సిఎండి పి.కె రథ్, ఐఐఎంవి సంచాలకులు ఆచార్య ఎం.చంద్రశేఖర్, తదితరలు పాల్గొని ప్రసంగిస్తారు. పరిశోధకులు, విద్యార్థులు, అధ్యాపకులకు ఈ వెబినార్ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.



# మహిళలకు సముచిత స్థానం అవసరం

**ఏయూన్యూస్, ఏప్రిల్** మహిళలను గౌరవించడం, సమ ప్రాధాన్యం కల్పించడంలో యువత సానుకూల దృక్ప "థంతో వ్యవహరించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. అలా అయితే యువతకు ఉజ్వల భవిత ఉంటుందన్నారు. తన కార్యాలయం లో బుధవారం ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రం నిర్వహించిన యూజీసీ ప్రాజెక్టు 'యూత్, విమెన్ అండ్ ఫ్యామిలీ-ద పర్సెప్షన్ ఆఫ్ ఎడ్యుకేటెడ్ యూత్ నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ యూజీసీ అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వర్తమాన ప్రాధాన్యం కలిగిన అంశంపై అధ్యయనం చేసి నివేదిక అందించడం మంచి పరిణామమన్నారు. మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య పి.ఉష మాట్లాడుతూ లాప్టాన్ సమయంలో ఇంట్లో ఉన్న పురుషుల ఆలోచనల్లో ఎంతో పరిణితి వచ్చిందన్నారు. నివేదికను యూజీసీకి పంపనున్నట్లు తెలిపారు.

# ఏఇఆర్‌సి సేవలు మరింత విస్తృతం చేయాలి

**ఏయూన్యూస్, ఏప్రిల్** ధవిశ్వవిద్యాలయంలోని ఆగ్రో ఎకనామిక్ రీసెర్చ్ సెంటర్ తన సేవలు, పరిధిని మరింత విస్తృతం చేయాలని సీనియర్ ఇఎస్ఐ, అడిషనల్ సెక్రటరీ డాక్టర్ శ్రబాని గుహ అన్నారు. గురువారం ఆమె వర్సిటీలోని ఆగ్రోఎకనామిక్ రీసెర్చ్ సెంటర్(ఏఇఆర్‌సి) ప్రగతిని సమీక్షించారు. ఏఆర్‌సి చేపట్టిన ప్రాజెక్టులు, ప్రగతి, ఫలితాలు, పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డిని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా వర్సిటీ విశిష్టతను వీసీ వివరించారు. అనంతరం శ్రబాని గుహ వర్సిటీ తరపున సత్కరించారు. కార్యక్రమంలో ఏఆర్‌సి సెంటర్ సంచాలకులు, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వడ్డాది క్రిష్ణమోహన్, జాయింట్ సెక్రటరీ, అడ్వయిజర్ డాక్టర్ ప్రమోదిత సతీష్, డాక్టర్ రమేష్ కుమార్ యాదవ్, దివ్య శర్మ, జీవన్, కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగంతో అందరికీ సమాన అవకాశాలు

## సదస్సులో ప్రసంగిస్తున్న ఆచార్య శోభశ్రీ

**ఏయూన్యూస్, ఏప్రిల్ ;** రాజ్యాంగంతో దేశంలో ప్రజలంద రికీ సమాన అవకాశాలు లభించాయని ఏయూ అం బేడ్కర్ అధ్యయన కేంద్రం సంచాలకురాలు ఆచార్య టి. శోభ శ్రీ అన్నారు. అంబేడ్కర్ జయంతి ఉత్స వాల్లో భాగంగా శుక్రవారం ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వెబినార్లో ఆమె ప్రసంగించారు. ప్రతీ వ్యక్తికి సమాన గౌరవం, గుర్తింపు, అవకాశాలు అంబేడ్కర్ రచించిన రాజ్యాం గంతో సాకారమయ్యాయని పేర్కొన్నారు. అమెరికాలోని సాంకేతిక నిపుణుడు టి.జీవన్ కుమార్ అం బేడ్కర్ జీవితం, జీవనంపై ప్రసంగించారు. అంబేడ్కర్ రచనలు, జీవిత విశేషాలపై నిర్వహించిన క్విజ్ పోటీలో 101 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్య క్రమంలో డాక్టర్ సి. హెచ్. ఆశా ఇమ్మానియేల్ రాజు, డాక్టర్ ఎన్.ఎం. యుగంధర్, డాక్టర్ తుకారం బాయి పాల్గొన్నారు.




# పీజీ, యూజీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా

**ఏయూన్యూస్, ఏప్రిల్:** ఆంధ్ర- విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో జరగాల్సిన పీజీ, యూజీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్టు వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్వీ సుధాకర్రెడ్డి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ ఒకటి, మూడు తేదీల నుంచి ప్రారంభం కా వలసి వున్న ఎంసీఏ మూడవ సెమిస్టర్, ఎమ్మెస్సీ అప్లయిడ్ కెమిస్ట్రీ రెండేళ్ల కోర్సు మూడవ సెమిస్టర్, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్ (అప్లయిడ్ కెమిస్ట్రీ) ఏడో సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్టు పేర్కొన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 12 నుంచి జరగాల్సిన బీఈ, బీటెక్, బీ.ఆర్కిటెక్ నాలుగో సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలను కూడా వా యిదా వేసినట్టు ఆయన వివరించారు. పరీ క్షలు మళ్లీ ఎప్పుడు నిర్వహించేదీ త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు వర్సిటీ వెబ్సైట్ చూడాలని ఆయన విద్యార్థుల ను కోరారు.

# అంబేద్కర్ ఆలోచనలు సజీవంగా నిలవాలి



**ఏయూన్యూస్, ఏప్రిల్** రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు సజీవంగా నిలపాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఏయూలో నిర్వహించిన అబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఏయూ న్యాయ కళాశాల వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పరిపాలనా భవనం వద్ద అంబేద్కర్విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నూతనంగా రూసా నిధులు రూ 90 లక్షలతో ఆధునీకరించిన ఆర్ట్స్ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబద్కేర్ అసెంబ్లీ మందిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ ఆలోచనలను, ఆశయాలను ఆచరణలో చూపుతున్న మన ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి కృతజ్ఞతలు తెలపాలన్నారు. మహిళలకు 50 శాతంపైగా పదవులు కేటాయిస్తూ సామాజిక వికాసానికి నాంది పలుకుతున్నారన్నారు. దీనిని నాడు అంబేద్కర్ కోరుకున్నారని, నేడు రాష్ట్రంలో ఇది అమలు అవుతోందన్నారు. అంబేద్కర్ ఆలోచనలు, తత్వాన్ని అర్ధం చేసుకుంటూ నిస్వార్ధంగా పనిచేయాలని సూచించారు. చారిత్రక సంపదగా నిలచిన అసెంబ్లీ మందిరాన్ని పూర్తిస్థాయిలో ఆధునీకరించడం జరిగిందన్నారు. మేధో చర్చల వేదికగా ఇది నిలవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, అంబేద్కర్ అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.శోభశ్రీ, ఎస్సీ, ఎస్టీ, బిసి సి బోధన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి.అర్జున్, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పేరి శ్రీనివాస రావు, ఎస్.సుమిత్ర, పి.రాజేంద్ర కర్మార్కర్, ఎస్.కె భట్టి, గిరిజా శంకర్, పాలక మండలి సభ్యురాలు పవార్, ఆటా అద్యక్షులు జాలాది రవి, ఆచార్య టి.షారోన్ రాజు, ఎన్.ఏ.డి పాల్, డీన్‌లు, అధికారులు, వార్డెన్లు, ఆచార్యులు, పరిశోధకులు తదితరులు పాల్గొన్నారు.







# సమాజంలో మానవులంతా సమానులే

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



**ఏయూన్యూస్, ఏప్రిల్** సమాజంలో మానవులంతా సమానమనే భావన తీసుకురావడం వలన సమాజ అభివృద్ధి సాకారం అవుతుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఏయూలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సామాజిక సంస్కర్తగా, కుల నిర్మూలన పోరాట యోధునిగా, వితంతు పునర్వివాహ ఆధ్యునిగా, రచయితగా ఆయన చిరస్థాయిగా ప్రజల మనసుల్లో నిలచిపోతారన్నారు. సమాజంలో ఎదురైన సంఘటనలను ఆయనను చలిపచేసాయన్నారు.

రాష్ట్రంలో నేడు ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు ప్రజలను పేదరికం నుంచి దూరం చేసే విధంగా నిలుస్తున్నాయన్నారు. అమ్మ ఒడి పథకంలో ప్రతీ చిన్నారి పాఠశాలకు వెళ్లడం జరుగుతోందన్నారు. తద్వారా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతోందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో బోధన, ఫీజు రీయింబర్స్‌మెంట్, జగనన్న వసతి దీవెన వంటి పథకాలు విద్యావంతులను తయారు చేస్తున్నాయన్నారు. విద్యతో వ్యక్తి జీవితలో మార్పు తీసుకురావచ్చునని ముఖ్యమంత్రి బలంగా విశ్వశిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వివిధ కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వారికి నేరుగా నిధులు అందిస్తూ, అభివృద్ధికి ముఖ్యమంత్రి బాటలు వేస్తున్నారన్నారు.స్వీయ ఆత్మస్థైర్యం పెంపొందిస్తూ, తద్వారా సమాజంలో సమాన గౌరవం, గుర్తింపు ప్రజలకు అందించడం జరుగుతోందన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ప్రిన్సిపాల్స్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, కె.శ్రీనివాస రావు, డీన్‌లు టి.షారోన్ రాజు, కె.విశ్వేస్వర రావు, పి.వెంకటేశ్వర్లు, పి.అర్జున్,ఎస్.హరనాథ్,పి.ప్రేమానందం, బీసీ నాయకులు పితాని ప్రసాద్, మల్లేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఏయూ స్టూడెంట్ అఫైర్స్ డీన్‌గా విజయ్ మోహన్ బాధ్యతలు స్వీకరణ



**ఏయూన్యూస్, ఏప్రిల్** ఆంధ్ర విశ్వవిద్యా లయం విద్యార్థి వ్యవహారాల న డీన్ ప్రొఫెసర్ ఎన్.విజయ్ మోహన్ మంగళవారం బాధ్య తలు చేపట్టారు. ఆంధ్ర విశ్వవి ద్యాలయం వ్యాయామ విద్య, క్రీడా శాస్త్రం సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న ఆచార్య విజయ్మహన్, తలు నిర్వర్తించనున్నారు. ఆ చార్య డి. సుధాకర్ నుంచి డీన్ బాధ్యతలు స్వీకరించిన విజయ్మహన్ మాట్లాడుతూ ఉపకులపతి ఆచార్య. పీవీజీడీ ప్రసాదరెడ్డి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే దుకు కృషి చేస్తామన్నారు. ఏయూ కాలేజీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర కర్మార్కర్, సెక్యూరిటీ చీఫ్ ఖాన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్సు సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ ఎ. పల్లవి, వివిధ విభాగాల ఆచార్యులు విజయ్మహను అభినందనలు తెలిపారు.

## పీజీ, యూజీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా

**ఏయూన్యూస్, ఏప్రిల్** ఆంధ్ర- విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో జరగాల్సిన పీజీ, యూజీ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్టు వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్పీ సుధాకర్రెడ్డి బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ ఒకటి, మూడు తేదీల నుంచి ప్రారంభం కా వలసి వున్న ఎంసీఏ మూడవ సెమిస్టర్, ఎమ్మెస్సీ అప్లయిడ్ కెమిస్ట్రీ రెండేళ్ల కోర్సు మూడవ సెమిస్టర్, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎంఎస్ (అప్లయిడ్ కెమిస్ట్రీ) ఏడో సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్టు పేర్కొన్నారు. అదేవిధంగా ఏప్రిల్ 12 నుంచి జరగాల్సిన బీఈ, బీటెక్, బీ.ఆర్కిటెక్ నాలుగో సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలను కూడా వా యిదా వేసినట్టు ఆయన వివరించారు. పరీ క్షలు మళ్లీ ఎప్పుడు నిర్వహించేదీ త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. మరిన్ని వివరాలకు వర్సిటీ వెబ్సైట్ చూడాలని ఆయన విద్యార్థుల ను కోరారు.

## ఏయూ దూరవిద్య ప్రవేశాలు

**ఏయూన్యూస్,ఏప్రిల్** ఆంధ్ర విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం డిగ్రీ ప్రవే శాలు ప్రారంభించినట్లు సంచాలకులు ఆచార్య కె. విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత గల వారు ఈ నెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. బీఏ, బీకాం కోర్సులతో పాటు ఆరు నెలల కాలవ్యవధి కలిగిన కంప్యూటర్ సర్టిఫికెట్, ఆఫీస్ ఆటోమేష న్- అకౌంటింగ్, ఆఫీస్ ఆటోమేషన్- మల్టీమీ డియా టెక్నాలజీస్, ఆఫీస్ ఆటోమేషన్- ఇంట ర్నెట్ టెక్నాలజీ కోర్సులను అందించడం జరు గుతుందన్నారు. రూ.200 అపరాధ రుసుముతో ఈ నెల 29వ తేదీ వరకు దరఖాస్తులను స్వీక రిస్తామన్నారు. పూర్తి సమాచారాన్ని ఏయూ వెబ్సైట్ నుంచి 0891-2844162, 2844142 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## వర్సిటీల పరీక్షల ప్రక్రియ డిజిటలైజేషన్

- ఔట్ సోర్సింగ్ ఏజన్సీగా ఏపీసీఎఫ్ఎస్ఎస్
- ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు

**ఏయూన్యూస్, ఏప్రిల్;**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పరీక్షల ప్రక్రియ మొత్తం డిజిటలైజేషన్ కానుంది. యూజీ నుంచి పీహె చ్ డీ పరీక్షల వరకు ఈ విధానం అమల్లోకి రానుంది. అకడమిక్, అడ్మినిస్ట్రే షన్ కూడా పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్ కానుంది. ఇప్పటి వరకు వర్సి టీలు వేర్వేరు ఏజన్సీల ద్వారా పరీక్షల ప్రక్రియను చేపడుతున్నాయి. విద్యా ర్థుల ఫీజు చెల్లింపు నుంచి పరీక్ష ఇందుకోసం ఏపీ సీఎఫ్ఎస్ఎస్ను ఔట్సోర్సింగ్ ఏజన్సీగా ఎంపిక చేశారు. ప్రస్తుతం శ్రీ కృష్ణదేవరాయ, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాల్లో పరీక్షల ప్రక్రియ యావత్తూ ఏపీసీఎఫ్ఎ స్ఎస్ ఆధీనంలో నడుస్తోంది. ఇకపై రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు కూడా ఈ ఏజన్సీ పరిధిలోకే వస్తాయి. ఈ మేరకు ఉన్నత విద్యాశాఖ స్పెషల్ సీఎస్ సతీష్ చంద్ర బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.

## పూర్వవిద్యార్థులు పాఠశాలకు అపూర్వ సంపద

### ఏయూ రిజిస్ట్రార్ కృష్ణమోహన్

**ఏయూన్యూస్, ఏప్రిల్;** పూర్వవిద్యార్థులు పాఠశాలలకు అపూర్వ సంపదగా మారాల్సిన అవసరం ఉందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ అన్నారు. శుక్రవారం ఏయూ తెలుగు మాధ్యమం పాఠశాలలో నిర్వహించిన పూర్వవిద్యార్థుల సమావేశంలో ఆయన ప్రసం గించారు. పాఠశాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో చేప ట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై పూర్వ విద్యార్థులు దృష్టిసారించాలన్నారు. ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పూర్వవిద్యార్థులు నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాల్సిన అవసరం ఉంద న్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయిని డి.జయలక్ష్మి, డాక్టర్ ఖాజా రహమతుల్లా, ఉపాధ్యాయులు, పూర్వవిద్యా ర్థుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.



